డాక్టర్ బి.వి.రామన్ జ్యోతిష గ్రంథావళి

# ముడు వందల ముఖ్యమైన యోగములు



ఆంగ్ల మూలం
డాక్టర్ బి.వి.రామన్

తెలుగుసేత
పుచ్ఛా శ్రీనివాసరావు

# అనువాదకుని మనవి

**డా॥బి.వి.రామన్** గారి గ్రంథములన్నీ అత్యంత ప్రజాదరణ పొందినవైనప్పటికి వీటిలో కొన్ని గ్రంథములు వాసి చేత విషయముచేత అత్యుత్తమమైనవిగా పరిగణించబడ్డాయి. జ్యోతిష్యంలో పాండిత్యము కలిగిన పండితులనుండి జ్యోతిష విద్యార్థులు,ఔత్సాహికులకు అత్యంత ఉపయోగకరమైన యోగములు గురించి తెలియచేయబడిన ప్రామాణిక గ్రంథము మీ చేతులలో ఉన్న "**మూడువందల ముఖ్యమైన యోగములు**" అనే గ్రంథము. శ్రీ బి.వి.రామన్‌గారి ప్రతిభ పాఠకులకు తెలిసి ఉండడంతో వారిని గురించి ప్రత్యేకముగా వివరించనవసరము లేదని భావిస్తున్నాను.

ప్రామాణిక గ్రంథములలో చెల్లాచెదురుగా ఉన్న అనేక యోగాలను క్రమపద్ధతిలో కూర్చి తగు ఉదాహరణలతో వివరణలతో కూర్చడం ఈ రచన యొక్క విశేషము. ఇంతకు ముందు శతయోగమంజరి అని 100యోగాలను వివరించే చిన్న పుస్తకము లభ్యము వుతున్నా అది పాఠకుల అవసరాలను సంపూర్ణముగా తీర్చలేదనే చెప్పవచ్చును.

ఈ పుస్తకంలో యోగములు,అరిష్టములు వాటి లక్షణములు, ఫలితములు,వాటికి సంబంధించిన వివరణలు అవసరమైన చోట ఉదాహరణలతో సవివరంగా సాగుతుంది. అంతేకాక యోగముల బలాబలములను నిర్ణయించే విధానము తెలియచేయబడింది. ఈ యోగములు వర్తమానములో ఏ విధంగా ఉపయోగిస్తున్నది, ఈనాటి పరిస్థితులలో ఏ విధంగా మార్పులు చేసుకోవలసింది తెలియచేసినది చక్కగా వివరించారు.

బి.వి.రామన్ గ్రంథాలన్నిటిని తెలుగు పాఠకులకు అందివ్వాలనే కోరిక కలిగిన ఋషి ప్రచురణల అధినేత శ్రీ ఆకుల పవన్‌కుమార్‌గారు ఎంతైనా అభినందనీయులు. నా ఈ కృషికి కారకులైన మా గురువు గారు రాష్ట్రపతి సన్మాన గ్రహీత,జ్యోతిష విజ్ఞాన భాస్కర బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తి శాస్త్రిగారికి నా మనః పూర్వక ప్రణామాలు తెలియచేస్తున్నాను.

ఈ గ్రంథము మీ అభిప్రాయములను తెలియచేయవలసిందిగా కోరుతూ..

జ్యేష్ఠ శు.దశమి

**పుచ్చా శ్రీనివాసరావు**

**23-5-13, వందనపువారి వీధి, సత్యన్నారాయణపురం,విజయవాడ.11, సెల్-89777 65444**

**10వ ప్రచురణకు ముందుమాట**

"**మూడు వందల ముఖ్య యోగములు**" (Three Hundred Important Combinations) 10ముద్రణను మీ ముందు ఉంచుంతున్నందుకు నేను సంతోషి స్తున్నాను. ఈ ముద్రణలో కొన్ని పుటలను తిరిగి వ్రాయడం,అవసరమైన కొన్ని చోట్ల సంస్కరించడం జరిగింది.

ఈ పుస్తకము చివరలో అనుబంధములో కాలసర్పయోగమును గురించి వివరించడంతో ఎటువంటి సందేహము లేకుండా ఈ రచన విలువ మరింత పెరిగిందని తలుస్తున్నాను. సులభముగా గ్రహించడానికి వీలుగా వరుస క్రమములో యోగములను ఇవ్వడం జరిగింది.

నా పుస్తకాలపై చూపుతున్న మక్కువకు, నాపై చూపుతున్న ఆదరణకు పాఠక మహాశయులకు నేను సర్వదా కృతజ్ఞుడను. ఈ పుస్తకము 9వ ప్రచురణ తాలుకు మలి ముద్రణ అమ్మకాలు ఈ గ్రంథ ముద్రణకు ముందు కొన్ని మాసములలోనే పూర్తవ్వడం, నా ప్రచురణలపై ప్రజలకు గల ఆసక్తిని తెలియ చేస్తున్నాయి.

ఈ పుస్తక మలిముద్రణ సమయంలో నాకు సహకరించిన నా కుమారై గాయత్రిదేవి(రామన్)వాసుదేవ్‌కు, అచ్చుతప్పులు లేకుండా శ్రద్ధతో ప్రూఫులు చూసి, సవరించిన నా కుమారులు బి.నిరంజన బాబు మరియు బి.సచ్చిదానందబాబులకు మరియు ఆకర్షణీయముగా ముద్రించిన మెసర్స్ ఐ.బి.హెచ్ ప్రకాశన్‌కు చెందిన శ్రీపి.యన్.కామత్ మరియు శ్రీ అనంతరామ్ గార్లకు నేను సర్వదా కృతజ్ఞుడను.

బెంగుళూర్ **బి.వి.రామన్**

25.7.1983

# ముందుమాట

మానవుని సాంఘిక జీవితంలో వివిధ రకాలుగా ప్రయోజనాన్ని కలిగించే శాస్త్రములలో అత్యంత ప్రాధాన్యత కలిగినది జ్యోతిష్యశాస్త్రము. మానవుని అవసరాలు కోరికలు జ్యోతిష్యపరమైన విచారణకు, పరిశీలనకు ఎల్లప్పుడు ప్రేరేపణ శక్తులుగా ఉంటున్నాయి. ఈ కారణములే మానవజీవితంలో వివిధ సందర్భాలలో ఏర్పడే ఘటనలకు జ్యోతిష్యఫలశాస్త్రమునకు గల అవినాభావ సంబంధాన్ని తెలియ చేస్తున్నాయి. జీవితంలో విజయం సాధించడంలో శుభా శుభ సంఘటనల పాత్రవిశేషంగా ఉంటుంది. జ్యోతిషార్థంలో యోగము అనే మాటకు సంపదలు, కీర్తి, స్థితి, అధికారము, అన్నిటా వ్యతిరేకత, అనారోగ్యం, దురదృష్టం అని చెప్పుకున్నా ఇవన్ని –పూర్వ జన్మలలో చేసుకున్న పాపపుణ్యాలకు ఫలితములుగా ఈ జన్మలో అనుభవించవలసినవని చెప్పవచ్చును. మరో మాటలో చెప్పాలంటే వర్తమాన పరిస్థితులను ప్రభావితం చేసే భౌతిక, మానసిక స్థితులు గ్రహముల యొక్క విభిన్నమైన కలయికలు లేదా గ్రహయోగములుగా చెప్పవచ్చును. కొంత ప్రయత్నంతో ఈ లక్షణాలను కొనసాగించవచ్చును. ఆధిక్య తను సూచించే ఈ లక్షణాలు ఎల్లప్పుడు ఫలితాలను కలిగిస్తూ ఉంటాయని చెప్పవచ్చును. ఖచ్చితంగా చెప్పాలంటే యోగములన్ని గ్రహముల కలయికలైనా, అన్ని గ్రహముల కలయికలు యోగములు అవ్వవు. కొన్ని గ్రహముల ప్రత్యేకమైన కలయికలే యోగములుగా చెప్పబడ్డాయి. ఈ పుస్తకములో ప్రత్యేకమైన యోగములు అంటే ఉన్నతిని కలిగించేవి మానసిక శారీరక లక్షణాలుగా లేదా సంపదలకు సూచనలుగా శుభాశుభములను సూచించే వాటిని గురించి వివరంగా చర్చించడం జరిగింది. ఈ యోగములను సేకరించి కూర్చడం సులభమైన విషయమైనా అందులో ముఖ్యమైనవి జీవితంలోని వివిధ సంఘటన లకు సంబంధించిన వాటిని ఏర్చి కూర్చడం అత్యంత క్లిష్టమైన, ఇబ్బందు లతో కూడుకున్న విషయములని చెప్పవచ్చును.

ఈ కారణములచే విశేషమైన పరిశోధనతో కూడిన ఈ రచన, కూర్చబడిన పద్ధతి ఆధారంగా ఈ గ్రంథమును పరిశోధనా గ్రంథమని నేను భావిస్తున్నాను. నా ఉద్దేశంలో ఆధునిక జ్యోతిషశాస్త్రవేత్తలు పరిశోధనలకు అవకాశము కలిగి జ్యోతిష ఫలశాస్త్రముయొక్క సారముగా నిర్దుష్టంగా ఫలితాలను తెలియచేయ గలిగిన గ్రహయోగములు అవికూర్చిన విధానము వంటి విషయములపై పరిశోధనలను ఉపేక్షిస్తున్నారు. ఆధునిక రచయితలుసైతం ఏవో కొన్నిముఖ్యమైన

రాజయోగములు, అరిష్టయోగములపై వ్యాఖ్యానించడం మినహా మిగిలిన మిగిలిన యోగముల విషయమై నిర్లిప్తతగా ఉన్నారని చెప్పవచ్చును. ఈ కారణ ములచే కొన్ని సంవత్సరములుగా ఫలిత భాగమునకు అవసరమైన యోగము లకు సంబంధించిన నిర్ధుష్టమైన వివరణాత్మకమైన గ్రంథముయొక్క అవసరం ఏర్పడడం జరిగింది. ఈ అవసరాన్ని ఈ గ్రంథము సమర్ధవంతంగా తీర్చిందనే తలుస్తున్నాను. చాలాకాలం క్రితమే ఈ అవసరాన్ని గమనించినవారు మా పితామహులు. ప్రొఫసర్ బి.సూర్యనారాయణ రావు గారు శతయోగమంజరి అనే అద్భుతమైన గ్రంథమందు ముఖ్యమైన యోగముల గురించి చర్చించడం జరిగింది. అయినే ఖచ్చితమైన ప్రణాళికతో ముఖ్యమైన యోగములను క్రమ పద్ధతిలోకూర్చి అనుభవ ఉదాహరణలతో ఒక గ్రంథమునందు అంద చేయాలని, అది జ్యోతిష విద్యార్ధుల భవిష్యత్ పరిశోధనలకు ఉపకరించాలని కోరుకుంటూ నిర్మించినది.

ఈ కారణముచే 300 ముఖ్య గ్రహయోగములు అనే ఈ గ్రంథమును పలు ఉదాహరణలతో తెలియచేయడం వలన అనుభవముతోకూడిన జ్ఞానమును కలిగిస్తుందని చెప్పవచ్చును. ఈ యోగములను తెలుసుకోవడానకి సాధరణ గణిత జ్ఞానము సరిపోతుంది. విలక్షణమైన విషయములతో కూడిన అనేక ఉదాహరణలను ఇందు తెలియచేయుటచే ఏ మాత్రము కష్టము లేకుండా ఆయా యోగములను సమర్ధవంతంగా అర్ధంచేసుకునే వీలువుంటుంది. అనుభవ ములో ఈ యోగములను ఏవిధంగా ఉపయోగించుకోవచ్చునో పలు ఉదాహర ణలను అనుసరించి తెలుసుకునే అవకాశము కల్పిస్తుంది.

అన్ని గ్రహముల కలయికలను ప్రధానముగా రెండు విభాగములుగా విభజించ బడ్డాయి. అవి యోగములు మరియు అరిష్టములుగా చెప్పబడ్డాయి.. సాధరణముగా యోగము అనే మాటకు కలయిక అనే అర్ధం ఉన్నా అనుభవ ములో అదృష్టమును కలిగించేది అనే అర్ధంలో ఈ పదము వాడబడుతోంది. అరిష్టములు అనగా దురదృష్టమును కలిగించేది అనే అర్ధం చెప్పుకున్నా దీనిని ఒక విధంగా యోగమనే చెప్పవచ్చును. ఈ యోగములు రాజయోగములు (రాజకీయాధికారము కలిగించేవి) ధనయోగములు(సంపదలను కూర్చేవి)జ్ఞాన యోగములు (ఆధ్యాత్మికోన్నతిని కలిగించేవి) గా చెప్పబడ్డాయి.

యోగములను ఏ విధముగా విచారణ చేయవచ్చుననే విషయాన్ని మొదటి పుటలలో తెలియచేయబడింది. ప్రత్యేకమైన పద్ధతిలో జ్యోతిష్యాన్ని అభ్యసించే జ్యోతిష్య విద్యార్ధుల ఉపయోగార్ధం వివిధ యోగములను విచారణ చేసే విధానము తెలియచేయబడింది. ప్రత్యేక యోగములైన నాభసయోగములును

అనుభవ ఉదాహరణల సాయంతో తెలియచేయడం జరిగింది. ఆశ్రయ అకృతి యోగములను సరియైన వివరణలతో వివరించడం గమనించవచ్చును.

ఈ గ్రంథములోని రెండవ భాగములో జ్యోతిష విద్యార్థులకు అత్యంత ముఖ్యమైన రాజయోగములు, అరిష్టయోగములు, నీచభంగరాజయోగములను వివరించడం జరిగింది. ఈ గ్రంథము చివరలో గ్రంథములోని విషయాన్ని సంక్షిప్తీకరించి వివరించడం జరిగింది. అదే విధంగా ఇందులోనే ఒక ఉదాహరణ జాతకమునందు వివిధయోగములను నిర్ణయించి బలసాధనచేసి ఫలితములు తెలియచేసే విధానము, ఆ యోగములు ఎప్పుడు అనుభవములోకి వచ్చేది తెలియచేయబడింది.

ప్రామాణిక గ్రంథములందు వివరించబడిన యోగములను క్రమపద్ధతిలో పేర్చి ఈ గ్రంథము కూర్చబడినది. మొట్ట మొదటగా చెల్లాచెదురుగా అనేక చోట్ల ఉన్న విషయాలను ప్రణాళికా బద్ధమైన రూపమునిచ్చి వినియోగించడానికి వీలుగా అమూల్యమైన గ్రంథముగా యోగ్యత పొందుటకు కారకుడైన నేను తగిన గుర్తింపు పొందడానికి అర్హత కలిగిన వానినని భావిస్తున్నాను. ప్రత్యక్షముగా గమనించవలసిన మరో అంశము ఈ రచనలో 150 మంది జీవించి ఉన్న వ్యక్తుల జాతకములను సందర్భానుసారము వివిధ యోగములందు విచారణచేయడం జరిగింది.

నా పాఠకులలో పండితులు,మేధావులు,విద్యార్థులు, అనునిత్యం వీటిని అనుభవంలో పరిశీలిస్తున్నవారు ఉన్నారు. వీరందరిలో వేరువేరుగా ఉన్న ఆలోచనా సరళిని, సమన్యల నివారణ పద్ధతులను అనుసరించి అనుభవములో ఉపయోగించుకునే విధముగా ఈ గ్రంథము వివరించబడినది.అత్యంత క్లిష్టమైన విషయములు సులభ గ్రాహ్యాముగా తెలియచేసే ప్రయ్నతం చేయుటచే సాధరణ పాఠకుల మెప్పు పొందగలదని ఆశిస్తున్నాను. ఈ గ్రంథములో తెలియచేసిన యోగములు జ్ఞానమును పెంపొందించుకోవడంలో పాఠకులకు మరింత ప్రేరణ కలిగిస్తుందని ఆశిస్తున్నాను.

బెంగుళూర్ బి.వి. రామన్

21 జూలై 1947

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

## అధ్యాయము 1

# పరిచయం

**మానవ** జీవితముతో ముడిపడిన ముఖ్య వ్యవహారములైన అదృష్టము, దురదృష్టము, మరణము, అనేక శారీరక మానసిక ఒత్తిడులు మరియు సంబంధాలు, ఆర్థిక విజయములు లేదా ఇబ్బందులు, వంటి ముఖ్య సంఘటనలకు కారణమైన గ్రహ యోగములను "**మూడువందల ముఖ్యయోగములు**" అనే పేరుతో ఈ పుస్తకమును పాఠకుల ముందు ఉంచడమే దీని ఉద్దేశం.ప్రతి మనిషికి తనజీవితము గురించి, బంధువులు ఆత్మీయుల గురించి ప్రతి విషయము ఎంతో కొంతైనా తెలుసు కోవాలని ఉంటుంది. ఈ మూడు వందల యోగములు జీవితానికి సంబంధించి వివిధ ఘట్టాలను గురించిన జ్ఞానమును, అవి తనకు ఏవిధంగా శుభత్వమును కలిగించేది అశుభములైన సమయానుకూలముగా చేసుకోవలసిన నివారణలను తెలుసుకునే అవకాశము ఉంటుంది.

మానవ జీవితము రెండు ప్రధాన భాగములుగా విభజించవచ్చును. అవి యోగములు మరియు అరిష్టములు లేదా అదృష్టము దురదృష్టములు. యోగమనగా ప్రతి విషయములోను అంటే ఆరోగ్యము,వ్యక్తిత్వము,రాజరీయంగా విజయము, ఆర్థిక లాభములు, మంచి విద్య, మానసిక స్థైర్యం, శరీరారోగ్యం, మంచి భార్య, యోగ్యులైన సంతానము,మంచి మిత్రులు, బంధువులు మంచి ప్రవర్తన మరియు ఇతర మార్గములలో సుఖసంతోషాలు మొ.న విషయాలలో విజయము పొందడం- ఇవన్ని అదృష్టములుగానే పరిగణింపబడతాయి.

అరిష్టములు అనబడే దురదృష్టమంటే అనేక రకములైన కష్టాలు, చింతనలు, ఇబ్బందులు,శారీరక మానసిక ఇబ్బందులై అనారోగ్యము,మానసిక వైకల్యములు, ఆర్థికనష్టములు, దుస్సంతానము,కటుత్వము కలిగిన భార్య, బంధుమిత్రులతో సఖ్యత లేకపోవడం, క్రూర స్వభావము,పాపబుద్ధి మరియు ఇతర మార్గములలో ఏర్పడే ఇబ్బందులను కష్టములుగా పరిగణించబడతాయి. ఈ కారణములచే ఈ 300 ముఖ్య యోగములు జ్యోతిష్య విద్యార్థులకు మరియు పాఠకులకు విశేషంగా ఉపయోగిస్తుందని చెప్పవచ్చును.ఈ యోగములను సులువుగా అర్థంచేసుకునే ఉద్దేశంతో అవసరము అనుకున్న చోటుల తగు వివరణలను వివరములను ఇవ్వడానికి ప్రయత్నించాను.

## సాధారణ పరిశీలన

ఈ పుస్తకములో 12 భావములకు సంబంధించి సాధారణ కలయికల కంటే భిన్నంగా ప్రామాణిక గ్రంథములలో చెప్పబడిన 300 ముఖ్యయోగము

లను లేదా గ్రహముల కలయికలను ఎక్కువ భాగం నేను వివ రించడం జరిగింది. '**యోగము**' అనే మాటకు అర్థం వివరించడం కష్టం. అయినా యోగము అనే మాటకు మాములు అర్థం చెప్పుకుంటే జాతకమునకు బలము కలిగించే లేదా అందలి జీవమును తొలగించే(అవయోగము) కొన్ని గ్రహముల ఖచ్చితమైన లేదా ప్రత్యేకమైన కలయిక అని చెప్పవచ్చును.

మీరు జ్యోతిశ్శాస్త్రమునకు సంబంధించిన ప్రామాణిక గ్రంథమును పరిశీలిస్తే అందు ప్రతి లగ్నమునకు కొన్ని గ్రహములను యోగకారకులు అని చెప్పడం గమనించి ఉంటారు. ప్రత్యేకమైన యోగములకు సంబంధించి ఈ పుస్తకములో ఇటువంటి విషయములను పరిగణనలోకి తీసుకోలేదు. కేంద్ర కోణాధిపతుల కలయికలు రాజయోగమునకు కలిగిస్తాయి. ఇవి ఆ యోగము యొక్క విలువను మరింతగా పెంచుతాయనే విషయాన్ని కొంతమేర పరిగణనలోకి తీసుకోవడం లేదా మార్పులతో తీసుకోవడం జరిగింది.

| | | | |
|---|---|---|---|
| రాహు | | చంద్ర శని | |
| ల | **రాశి** | | రవి |
| | | | కుజ బుధ శుక్ర |
| | గురు | | కేతు |

ఉదాహరణకు ఇక్కడ తెలియచేసిన జాతకమును పరిశీలించండి. గురు, చంద్రులు కలసి కేంద్రములందు లేదా కోణములందున్న అది గజకేసరియోగము అవుతుంది. ఇక్కడ చంద్ర గురులు షష్ఠ లాభాధిపతులుగా ఈ జాతము నందు 4, 9 అధిపతులుగా ఉన్నపుడు ఇచ్చే యోగముతో సమానమైన యోగము కలిగించలే లేరు. మరొలా చెప్పాలంటే ఆధిపత్యముచే ఏర్పడిన పాపత్వం గజకేసరి యోగ ప్రభావమును విశేషంగా తగించిందని చెప్పవచ్చును. ఇటువంటి వివరణను తెలియచేయడానికి ఎటువంటి పద్ధతులు పాటించవలసి ఉంటుంది. వాటి ఫలితములు ఎలాఉంటాయి? ఇటువంటి ముఖ్యమైన ప్రశ్నలకు సవివర ముగా సమాధానములు చెప్పే ప్రయత్నం చేస్తాను.

## యోగము యొక్క బలము

యోగము ఒకటి కంటే ఎక్కువ గ్రహముల కలయికచే ఏర్పడుతుంది. స్వభావాన్నిబట్టి గ్రహములు మూడు రకాలని చెప్పబడ్డాయి. అవి శుభులు, పాపులు మరియు సములు.

నైసర్గిక విభజనను అనుసరించి గురుడు,శుక్రుడు,శుభులతో కలసిన బుధుడు, పూర్ణ చంద్రుడు శుభులైతే, రవి కుజ,శని, పాపులతో కలసిన బుధుడు పాపగ్రహములు అవుతారు. ప్రత్యేకముగా పేర్కొన్న సందర్భములలో తప్ప

శుభులు పాపులు అనేది పాపాధిపతులు శుభాధిపతులు అనే అర్ధములో గ్రహించవలసి ఉంటుంది.

(1) లగ్నాధిపతి (2) 5,9 స్థానములకు అధిపతులు, (3) నైసర్గిక పాపులైన కేంద్రాధిపతులు శుభులు లేదా శుభాధిపతులు అవుతారు. (1) 3,6,11 స్థానము లకు అధిపతులు, (2) నైసర్గిక శుభులైన కేంద్రాధిపతులు పాపులు లేదా పాపాధి పతులు అవుతారు.

2,12పతులైన గ్రహములు నైసర్గిక సమగ్రహములుగా చెప్పబడి మిగిలిన గ్రహముల కలయికతో శుభాశుభఫలితములలో దేనినైనా కలుగచేస్తారు. జాతక చంద్రికను అనుసరించి 8పతి పూర్ణ పాపగ్రహము అని చెప్పబడినా అనుభవ ములో సమ గ్రహముగా తీసుకోవచ్చును. వీటినన్నిటిని ఈ విధంగా విభజించ వచ్చును.

| | |
|---|---|
| ***శుభ గ్రహములు*** | లగ్నాధిపతి, 5,9లకు అధిపతులు మరియు 4,7,10 స్థానములకు అధిపతులైన పాపగ్రహములు. |
| ***పాపగ్రహములు*** | 3,6,11లకు అధిపతులు మరియు 4,7,10లకు అధిపతులైన శుభగ్రహములు. |
| ***సమగ్రహములు*** | 2,8 మరియు 12వ స్థానాధిపతి. |

అష్టమాధిపతిగా రవి,చంద్రులు మినహా మిగిలిన గ్రహములు పాపగ్రహ ములు అవుతాయి. ఈ విషయంలో వివాదములకు పోకుండా అష్టమాధిపతిని యోగముల విషయమై చేసే పరిశీలనలో సమ గ్రహముగా తీసుకోచ్చును.

ఇక్కడ ఒక ముఖ్య విషయమును గమనించవలసి ఉంది.

పైన చెప్పుకున్న శుభ,పాప,సమ గ్రహములలో మనము రెండు భావము లకు ఆధిపత్యము వచ్చిన గ్రహములను విడిచిపెట్టాము. ఉదాహరణకు కుంభ లగ్నము వారికి కుజుడు దశమాధిపతిగా–కేంద్రాధిపతిగా–శుభుడు. దీనితో పాటు తృతీయ స్థానమునకు ఆధిపత్యము రావడంతో పాపగ్రహముగా చెప్ప వచ్చును. మరోలా చెప్పాలంటే నైసర్గిక పాపిగా కుజుడు కేంద్రాధిపత్యము పట్టడంచే శుభునిగా చెప్ప బడినను తృతీయాధిపత్య ఫలితములను ప్రభావితం చేస్తాడు. రవి. చంద్రులు కాకుండా మిగిలిన గ్రహములకు రెండేసి స్థానములకు ఆధిపత్యము ఏర్పడుటచే ఆ గ్రహము శుభుడా లేదా పాపగ్రహమా అనే విషయాన్ని రెండు ఆధిపత్యములను పరిగణనలోకి తీసుకుని పరిశీలించవలసి ఉంటుంది. దీనిని రెండు కారణములను ప్రభావితం చేస్తాయి. అవి (1) ఏర్పడిన మరొక ఆధిపత్యము (2) కలయికలు. మరొక ఆధిపత్యం అనేది ఆయా లగ్నము లపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు మీనము లగ్నము వారికి కుజుడు

ద్వితీయ,భాగ్యాధిపతి అయితే మేష లగ్నమువారికి లగ్న అష్టమాధిపతి అవ్వడం జరిగింది. కాబట్టి శుభాశుభగ్రహములను నిర్ణయించడంలో లగ్నంయొక్క పాత్ర అత్యంతముఖ్యమైనది.

ఇపుడు వివిధ గ్రహముల యొక్క స్థితిని వివరంగా పరిశీలిద్దాం.

***రవి***–1,4,7,10,9 స్థానములకు అధిపతిగా అంటే సింహ,వృషభ,కుంభ, వృశ్చిక, మేష ధనుర్లగ్నము వారికి శుభుడు. 2,12,8వ స్థానములకు అధిపతిగా కర్కాటక,కన్య,మకర లగ్నములవారికి సముడు. 3,6,11 స్థానములకు అధిపతిగా మిధున తులలకు పాపి అవుతాడు.

***చంద్ర***–1,5,9 స్థానములకు అధిపతిగా కర్కాటక,మీన,వృశ్చికముల వారికి శుభుడు. 2,12,8 స్థానములకు అధిపతిగా మిధున,సింహ,ధనుర్లగ్నములవారికి సముడు. 3,6,11,4,7,10లకు అధిపతిగా వృషభ,కుంభ,కన్య,మేష,మకర,తులా లగ్నములవారికి శత్రువు అవుతాడు.

***కుజ***–1,8(మేషము) 2,7(వృషభము) 2,9(మీనము) 3,10(కుంభము) 4,9 (సింహము) 5,10(కర్కాటకము) 5,12(ధనస్సు) మరియు 7,12 (వృషభము) లగ్నముల వారికి శుభుధు.రెండవ భావమునకు ఆధిపత్యముచే శుభాశుభత్వములలో మార్పుచేయడం జరిగింది. *(ఉదాహరణకు ధనుర్లగ్నము నకు పంచమ కోణాధిపతిగా శుభత్వము వ్యయాధిపత్యముచే సమత్వం ఏర్పడి నవి. వీటిలో త్రికోణాధిపత్యము బలీయము కనుక వ్యయాధిపత్య సమబలము చేరడంతో కుజుని శుభునిగా పరిగణించబడినది.)*1,6(వృశ్చికము)లకు అధి పతిగా కుజుడు సముడైతే,3,11 (కన్య)4,11 (మకరం) మరియు 6,11(మిధు నము) వారికి శత్రువు అవుతాడు.

***బుధుడు***–2,5 (వృషభం) 9,6(మకరం) 9,12(తుల) స్థానములకు అధిపతిగా శుభుడు. 1,4(మిధునం) 1,10(కన్య) 5,8(కుంభము) స్థానములకు అధిపతిగా సముడవుతాడు. 3,12 (కర్కాటకం) 4,7(మీనం) 7,10 (ధనస్సు) 8,11(వృశ్చికం) 2,11 (సింహం) మరియు 3,6 (మేషము) లకు అధిపతిగా శత్రువు అవుతాడు.

***గురుడు***–2,5(వృశ్చికం) 6,9(కర్కాటకం),9,12(మేషం)స్థానములకు అధి పతిగా శుభుడు. 1,4(ధనస్సు) 1,10(మీనం) 5,8(సింహం)స్థానములకు అధి పతిగా సముడవుతాడు. 2,11(కుంభం),3,6(తుల) 3,12(మకరం) 4,7(కన్య) 7,10(మిధునం) 8,11(వృషభము) స్థానములకు అధిపతిగా శత్రువుఅవుతాడు.

***శుక్రుడు***–1,8 (తుల) 2,9(కన్య) 4,9(కుంభం) 5,10(మకరం) 5,12 (మిధునం) స్థానములకు అధిపతిగా శుభుడు అవుతాడు. 1,6(వృషభం)

స్థానములకు అధిపతిగా సముడు అవుతాడు. 3,10(సింహం) 4,11 (కర్కాటకము) 6,11 (ధనస్సు) 7,12(వృశ్చికం) స్థానములకు అధిపతిగా శత్రువు అవుతాడు.

**శని**–1,2(మకరం) 1,12(కుంభం) 4,5(తుల) 9,10(వృషభం) స్థానము లకు అధిపతిగా శుభుడు అవుతాడు. 3,4(వృశ్చికం) 5,6((కన్య) 6,7(సింహం) 7,8 (కర్కాటకము) స్థానములకు అధిపతిగా సముడవుతాడు. 2,3((ధనస్సు) 11,12 ((మీనం) 8,9(మిధునం) 10,11(మేషలగ్నము)ల వారకి శత్రువు అవుతాడు.

పైన తెలియచేసిన పధకమును అనుసరించి ప్రతి జాతకమునందలి శుభా శుభాగ్రహములను(నైసర్గిక శుభాశుభగ్రహములు అనే విషయంలో సందిగ్ధం లేకుండా) తెలుసుకోవచ్చును.

ఈ క్రింద ఉదాహృత జాతకములో కుంభ లగ్నమువారికి శుభ,పాప సమ గ్రహముల నిర్ణయించే విధానము పరిశీలించండి.

| | | | |
|---|---|---|---|
| రాహు | | చంద్ర శని | |
| ల | **రాశి** | | రవి |
| | | | కుజ బుధ శుక్ర |
| | గురు | | కేతు |

**శుభులు**–రవి(సప్తమాధిపతి),కుజుడు(3,10),శుక్రుడు(4,9) శని(1,12)

**సములు**–బుధుడు(5,8)

**శత్రువులు**–చంద్రుడు(6), గురుడు(2,11)

## యోగములను విచారణ చేసే విధానము

యోగములను గురించి సరియైన విచారణ చేసేముందు వివిధ గ్రహ ముల బలాబలములను విచారణ చేయవలసి ఉంటుంది. గ్రహముల బల మును తెలుసుకోడానికి రెండు పద్ధతులను'సన్నిహితము' (approximate) మరియునిర్దుష్టము(accurate) అనే పద్ధతులను తెలియచేస్తున్నాను. నిర్దుష్టమైన బలమును సాధించే విధానమును నా '**గ్రహ మరియు భావ ఫలములు**' Graha and Bhava Phalas) అనే పుస్తకములో గణించే విధానముతో గ్రహముల

షడ్వర్గబలసాధనగా తెలియచేసాను. యోగములను విచారణ చేయడానికి గాను షడ్బల సాధన చేసి గ్రహముల బలము సాధించడం కొంత లెక్కలతో కూడుకుని ఉండడం కొందరికి ఈ గణితము కష్టము కలిగించడంతో ఈ సన్నిహిత్వ పద్ధతిని అనుసరించి బలమును సాధించవచ్చును. ఈ పద్ధతిలో సప్తవర్గజ బలసాధనద్వారా సాధించబడుతుంది. ఈ సప్తజవర్గ పద్ధతి పైన తెలియచేసిన గ్రహ మరియు భావఫలములు అనే పుస్తకములో వివరణాత్మంగా తెలియచేయడంతో దానిని ఇక్కడ చర్చించడం లేదు.

నిర్దుష్టముగా బలసాధనచేయలేనివారు మాత్రమే ఈ సన్నిహిత పద్ధతిని పాటించాలని నేను ప్రత్యేకంగా తెలియచేస్తున్నాను. సప్తవర్గ బలమంటే రాశి, హోర, ద్రేక్కాణ, సప్తాంశ, నవాంశ,ద్వాదశాంశ,త్రింశాంశలో గ్రహములకు స్థితిరీత్యా ఏర్పడిన మిత్ర,శత్రు, సమబలముల సాధన. ఇక్కడ పాఠకులకు ఒకప్రశ్న ఉదయిస్తుంది. సప్తవర్గ బల సాధనలో బలము ఏర్పడి షడ్వర్గబలసాధనలో బలహీనమైనపుడు దేనిని పరిగణించ వలసి ఉంటుంది? దీనికి సమాధానము షడ్వర్గ బలమే ఖచ్చితమైన బలము కావునా దీనినే పరిగణించవలసి ఉంటుంది. ఇకనుండి ఇటువంటి గ్రహబలములను ‘స్వాభావిక బలము(Inherent Strength)గా పేర్కోవడం జరుగుతుంది. ఇక తరువాత బలము గ్రహములున్న స్థానమును అనుసరించి నిర్ణయించే స్థాన బలము (Residential Strength). అనగా భావస్ఫుటము,భావ సంధులు,భావము పొడవులపై ఆధారపడి ఉంటుంది. దీని గురించి నా భారతీయ జ్యోతిష్య సర్వస్వము (Manual of Hindu Astrology) అనే పుస్తకములో సవివరముగా పరిశీలించవచ్చును. యోగబలమును సాధించడానికి ఈ క్రింది వివరములు కావలసివస్తుంది.

1. జాతకములోని శుభాశుభగ్రహములు
2. గ్రహముల అంతర్గత బలము.
3. గ్రహముల స్థాన బలము.

యోగమనేది రెండు గ్రహముల కలయికతో ఏర్పడుతుంది. ఏర్పడిన యోగము శుభగ్రహములతో ఏర్పడినదా లేక పాపగ్రహములతో ఏర్పడినదా అనే విషయాన్ని పరిశీలించవలసి ఉంటుంది. శుభగ్రహములతో ఏర్పడిన యోగము శుభఫలితాలను, పాపగ్రహములతో ఏర్పడిన యోగము వ్యతిరేక ఫలితాలను కలిగిస్తుంది. ఏ గ్రహముల కలయికతో యోగము ఏర్పడుతుందో

ఆ గ్రహములు ఏ గ్రహములచే చూడబడు తున్నది ఏగ్రహములతో కలసినది వారు శుభులా అశుభులా అనే విషయాన్ని పరిశీలించాలి. శుభదృష్టికి 1 రూపము(పాజిటివ్) (*అవసరార్థం 1/2,1/4,2/3 బలములను పరిశీలించ వచ్చును)* పాపదృష్టికి 1రూపము (నెగెటివ్) బలమును తీసుకోవలసి ఉం టుంది. అదేవిధంగా యోగకారకగ్రహము ఉచ్చలో లేదా నీచలో మిత్ర లేదా శత్రుస్థానములో ఉన్నపుడు ఏ విధంగా బలము ఏర్పడేది ఈ క్రింద వివరముగా పరిశీలించవచ్చును.

**ధన బలము(పాజిటివ్ బలము)**

| | |
|---|---|
| (అ) యోగకారకుడు శుభగ్రహమైతే | ...1 రూపము |
| (ఆ) యోగకారకుడు శుభగ్రహంతో కలిస్తే | ...1 " |
| (ఇ) యోగకారకుడు శుభగ్రహంచే చూడబడిన | ...1 " |
| (ఈ)యోగకారకుడు ఉచ్చ లేదా మిత్రస్థానంలో | ...1 " |

**ఋణ బలము (నెగెటివ్ బలము)**

| | |
|---|---|
| (అ) యోగకారకుడు పాపగ్రహమైతే | ...1రూపము |
| (ఆ) యోగకారకుడు పాపగ్రహంతో కలిస్తే | ...1 " |
| (ఇ) యోగకారకుడు పాపగ్రహంచే చూడబడిన | ...1 " |
| (ఈ)యోగకారకుడు నీచ లేదా శత్రుస్థానంలో | ...1 " |

ధనబలము అధికంగా ఉంటే యోగకారకులుగా శుభయోగములందు విశేషమైన శుభఫలితాలను కలిగిస్తారు. శుభయోగముపై ఋణబలము అధికంగా ఉంటే శుభఫలితముతలు కలిగించడంలో బలహీనులైనా పాప ఫలితములను కలిగించరు. రెండు గ్రహముల కలియికచే ఏర్పడిన యోగ ములో ఒకగ్రహమునకు స్వాభావికబలము ఎక్కువగాఉంటే ఆ యోగఫలితములను ఆ గ్రహమహాదశలో చూపించగా, షడ్బలంగా బలహీ నంగాఉన్న గ్రహఅంతర్దశలలో కొంతమేర ఫలితాలను కలిగిస్తారు. ఈ ఫలితములు ఏవిధంగా ఉండేది ఆగ్రహమున్న రాశని అనుసరించి స్వాభావిక బలమును అనుసరించి ఉంటాయి. పైన చెప్పబడిన పద్ధతిని అనుసరించి ఫలితములను తెలియచేసే విధానము ప్రాచీన ప్రామాణిక గ్రంథములనుండి గ్రహించడం జరిగింది. దీనిని ఒక సరియైన ఉదాహరణతో తెలియచేస్తాను.

***జాతకము 1.*** పుట్టినతేది *8-8-1912 రాత్రి 7,35(ఐ.యస్.టి) $13^0$ఉ0, $77^0$ తూ 34'.*

| | | | |
|---|---|---|---|
| రాహు | | చంద్ర శని | |
| ల | **రాశి** | | రవి |
| | | | బుధ కుజ శుక్ర |
| | గురు | | కేతు |

| | | | |
|---|---|---|---|
| | శని | శుక్ర | |
| రవి రాహు | **అంశ** | | |
| ల | | | చంద్ర బుధ కేతు |
| | గురు | కుజ | |

| స్వాభావిక బలము | | స్థానబలము | | |
|---|---|---|---|---|
| రవి | 6.2 | రవి | 24 | శాతం |
| చంద్ర | 8.9 | చంద్ర | 40 | ” |
| కుజ | 6.4 | కుజ | 31 | ” |
| బుధ | 6.3 | బుధ | 80 | ” |
| గురు | 6.9 | గురు | 90 | ” |
| శుక్ర | 5.0 | శుక్ర | 37 | ” |
| శని | 6.8 | శని | 95 | ” |

***శుభాశుభగ్రహములు***–కుంభ లగ్నమువారికి శుక్ర,రవి,శని,కుజులు శుభులు. బుధుడు సముడు. గురు,చంద్రులు శత్రువులు అవుతారు.

గురు,చంద్రులు పరస్పర కేంద్రములలో ఉండడంచే గజకేసరియోగము ఏర్పడడం గమనించవచ్చును.

**యోగకారకులు**–

గజకేసరియోగమును సూచించే గ్రహములు గురు,చంద్రులు.

| | | |
|---|---|---|
| పాపాధిపతిగా చంద్రుడు | ... | – 1 రూపము |
| శుభాధిపతి శనితో చంద్రుని కలయిక | ... | +1 ” |
| చంద్రుని ఉచ్చస్థితి | ... | +1 ” |
| చంద్రుని దృష్టి బలము | ... | –1/2 ” |
| | | ---------- |
| మొత్తం బలం | | +1/2 రూపము |
| | | ---------- |

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Mudu+Vandala+Mukhyamaina+Yogamulu**

* * *